నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
మంగళవారం
02 సెప్టెంబర్ 2025

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**సిరిసిల్ల సెప్టెంబర్ 1 నవభూమి బ్యూరో:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్., తెలిపారు.నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## 6న గణేష్ నిమజ్జనం




**సిరిసిల్ల సెప్టెంబర్ 1 నవభూమి బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఈనెల 6న గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చేపూరి శ్రీనివాస్ పేర్కొన్నారు సిరిసిల్లలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం శనివారం ఆరవ తేదీన జరుపుకోవాలని ఆదివారం చంద్రగ్రహణం ఉండటంతో విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగింది కాదని ఆయన అన్నారు పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని తొమ్మిది రోజులు వినాయక పండుగ జరుపుకొని అనంత చతుర్థి రోజున వినాయక నిమజ్జనం చేయాలని ఆయన పేర్కొన్నారు గదా 50 ఏళ్ల నుంచి సిరిసిల్లలో అనంత చతుర్థి రోజునే వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు సమావేశంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు మెరుగు సత్యనారాయణ గాజుల వేణు గుడ్ల శ్రీధర్ బైరగోని వెంకన్న గౌడ్ వేద పండితులు రేపాక రాజు శర్మ ఆడెపు హరీష్ పంతులు తదితరులు పాల్గొన్నారు

## గణనాధుని ప్రత్యేక పూజలో పాల్గొన్న వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ దంపతులు

### వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మోలుగూరి యాకన్న గౌడ్



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 01:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డితో, వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మోలుగూరి యాకన్న గౌడ్ దంతులు గణనాధుని ప్రత్యేక పూజలో సోమవారం పాల్గొన్నారు.

## గణనాధుని ప్రత్యేక పూజలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్





**పాలకుర్తి సెప్టెంబర్ 01:** జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని జూబ్లీహిల్స్ వినాయక సేవా సమితి ఉత్సవాల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమితి ఆహ్వానం మేరకు సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి స్థానిక ప్రజలతో కలసి పండుగ ఉత్సాహాన్ని పంచుకుంటూ, గణపతి బప్పా ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం,, సమితి వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వయంగా అన్నదానం చేసి,ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దరావత్ సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, వినాయక సేవా సమితి సభ్యులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్

**కాటారం,సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం చిదినపల్లి గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్త మంతెన రాములు అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మంథని నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించాడు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్, మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,వూర వెంకటేశ్వరరావు, తొంబర్ల రమణ,వంగల రాజేంద్ర చారీ,ఎండీ మున్నా,బోడ తిరుపతి, మంతెన మహేష్,మంతెన రమేష్,అంతర్గామ రమేష్,అక్కపాక వెంకటేష్,ఎలా కిష్టయ్య,బుగ్గారపు రాజేందర్,చెన్నూరు అశోక్, మంతెన రాజు తదితరులు పాల్గొన్నారు.



### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు

# బిల్లును గవర్నర్ ఆమోదించాలి

◆ అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పట్ల సర్వత్ర హర్షం ◆ పార్టీల చిత్తశుద్ధిని బీసీలు గమనిస్తున్నారు

**సిరిసిల్ల సెప్టెంబర్ 1 నవభూమి బ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను పెంచుతూ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని గవర్నర్ ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు, తేదీ 1బ9బ 2025 సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం తడక కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనే కసి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉండడం పట్ల ఆ ప్రభుత్వానికి ఆ పార్టీకి హాట్సాఫ్ చెబుతున్నట్లు పర్శ హన్మాండ్లు అన్నారు , బీసీ రిజర్వేషన్ల విషయమై కొన్ని పార్టీలు గోడమీద పిల్లిలా వ్యవహరిస్తున్నాయని ఈ వ్యవహారం అంతా బీసీ సమాజం గమనిస్తుందని పర్శ హన్మాండ్లు అన్నారు,నిన్న అసెంబ్లీలో 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణ చేస్తూ 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించడం పట్ల ఈ ప్రభుత్వానికి అదేవిధంగా అన్ని పార్టీలకు బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు, 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ,సీతక్క కొండా సురేఖ లకు మా సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పర్శ హన్మాండ్లు తెలిపారు, బీసీ బిల్లు గవర్నర్ ఆమోదిస్తారని బిసి సమాజం ఆశిస్తున్నదని అన్ని రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు,ఈ రిజర్వేషన్ల అంశం బీసీలకు నోటికి బుక్కలాగా దగ్గరగా వచ్చిందని దీన్ని ఎత్తగొట్టే ప్రయత్నం ఎవరు చేసినా సహించేది లేదన్నారు, ఆరు నూరైనా ఏది ఏమైనా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో సాధించి తీరుతామని పర్శ హన్మాండ్లు అన్నారు ,గతంలో బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు చేయకపోవడం వలన బీసీలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ అగ్రవర్ణాలకు రాజ్యాధికారము దక్కిందని ప్రస్తుతం రాజ్యాధికారం వాటా దక్కాల్సింది బీసీలకేనని బీసీల జనాభా 56% ఉన్నదని ఆ జనాభా ప్రకారము బీసీల వాట బీసీలకే దక్కాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు, 42 శాతం రిజర్వేషన్లు అంశాన్ని మేము రాజకీయం చేయదలచుకోలేదని వేచి చూసే ధోరణిలో ఉన్నామని ఇంకా నాన్చివేస్తే ఇంకా ఏదైనా రాజకీయ పార్టీలు అడ్డగిస్తే తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు, బీసీ కులాలు, బీసీ విద్యార్థులు, బీసీ ఉద్యోగులు, బీసీ రాజకీయ నాయకులు, బీసీ మేధావులు, అందరితోని జేఏసీగా ఏర్పడి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా బీసీ ఉద్యమ ఉద్యమం మార్చుతామని దేనికైనా తెగిస్తామని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు కంచర్ల రాజు సీనియర్ నాయకులు చొక్కి కైలాసం, కొడం రవీందర్, సామల తిరుపతి ,దండు శ్రీనివాస్ ,ఇల్లంతకుంట తిరుపతి, బూర ఆంజనేయులు తర్వాత పాల్గొన్నారు.




# కెసిఆర్ లక్ష కోట్లు దోచుకోడానికే కాళేశ్వరం కట్టారు




**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 01 నవభూమి:** ఎల్లారెడ్డిపేట తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష కోట్లు దోసుకోడానికే కాళేశ్వరం కట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ రామచంద్రం , ఎడ్ల రాజ్ కుమార్లు అన్నారు,ఎల్లారెడ్డి పేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ రామచంద్రం మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో మిడిల్ మానేరు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీటితో నిండి పోతే కాళేశ్వరం నీళ్లతో నిండి పోయిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిడిల్ మానేరు వద్ద సోమవారం ప్రెస్ మీట్ పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు, బిఆర్ఎస్ పార్టీ సంఘతి ప్రజలందరికీ అర్థమయిపోయిందన్నారు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సుభాష్ ప్రెస్ మీట్ పెట్టి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలు అన్నీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చెప్పిన మాటలే అవి అని ఆయన అన్నారు.సుభాష్ నీకు దమ్ము ధైర్యం ఉంటే వాహనంలో కాళేశ్వరం తీసుకపోయి చూపిస్తా అవి కాళేశ్వరం నీళ్లా అని చూపిస్తావా అని ఆయన సవాల్ చేశారు,గత పది సంవత్సరాలుగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కేటీఆర్ చేసింది ఏమిటంటే దళితులను ఇసుక లారీల కింద చంపించిండు ఇసుక లారీలను ఆడ్డుకుంటే వారిని ఇబ్బందులకు గురిచేయించిండు అది ఆయన గొప్పతనం అన్నారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజకుమార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల మూలంగా శ్రీశైలం ప్రాజెక్టు నీటితో నిండిన మిడిల్ మానేరు వద్దకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం వెళ్లి కెసిఆర్ కట్టిన కాళేశ్వరం నీటితో నిండిందని ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడితే ఎలా సుబాషన్న అని ఆయన ప్రశ్నించారు , బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు కొందరు బిఆర్ ఎస్ పార్టీ గురించి గొప్పలు చెబుతూ అధికార కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణ చేయడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీని పాతాళ లోకం తొక్కుతామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాటిమాటికి అంటుంటే ప్రజలే వారిని గత ఎన్నికల్లో పాతాళ లోకానికి తొక్కారని ఆయన గుర్తు చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ మల్లారెడ్డి బండారి బాల్రెడ్డి, కదిరే శ్రీనివాస్ గౌడ్, మధు యాదవ్ గంట బుచ్చ గౌడు పాల్గొన్నారు

# పాత పెన్షన్ సాధించే వరకు నిర్విరామ పోరాటం

◆ చార్మినార్ జోన్ సాధనకు త్వరలోనే ఉద్యోగుల బహిరంగ సభ ◆ జేఏసీ చైర్మన్ దొంత నరేందర్



**మెదక్ నవభూమిప్రతినిధి:** నూతన పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ సాధించేవరకు నిర్విరామ పోరాటం కొనసాగిస్తామని జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ అన్నారు .సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమంలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఎస్ విధానం వల్ల సెప్టెంబర్ 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకమైన ఉద్యోగులందరూ తాము దాచుకున్న డబ్బుకు భద్రత లేక ముసలితనంలో ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ఏ విధంగా మా జీవితకాలం గడపాలో తెలియక అయోమయానికి గురై తీవ్ర మనోవేదన చెందుతున్నారన్నారు. ఐదు సంవత్సరాలు శాసనసభ్యులుగా మరో మారు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు రెండు పెన్షన్లు జీవితకాలం తీసుకుంటున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వారిని ఎందుకు తీసుకుంటున్నారని మేము అడగటం లేదు కానీ 40 సంవత్సరాలు విధి నిర్వహణలో అంకుటిత దీక్షతో ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలుచేసి అటు శాఖకు ఇటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్నది ఉద్యోగులు కాదా అని అన్నారు. సుదీర్ఘ సేవలు చేసిన ఉద్యోగికి పాత పెన్షన్ విధానం తప్పనిసరని, పెన్షన్ ఉద్యోగి యొక్క హక్కని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. దశలవారి ఉద్యమాలు చేసి పాత పెన్షన్ సాధిస్తామన్నారు.అలాగే చార్మినార్ జోన్ సాధన జిల్లా ను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు కలిపే విధంగా త్వరలోనే అన్ని వర్గాల ఉద్యోగులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని రాజన్న జోన్ లో కలవడం ద్వారా విద్యార్థులు, నిరుద్యోగులు మరియు ఉద్యోగులు చదువులలో, ప్రభుత్వ నియామకాలలో మరియు పదోన్నతులలో తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు. చార్మినార్ జోన్ సాధన కోసం వెనకాడే ప్రసక్తే లేదని అంచలంచల నిరంతర ఉద్యమాలతో చార్మినార్ జోన్ సాధిస్తామని అందుకు మెదక్ జిల్లా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. సిపిఎస్ వద్దు ఓ పి ఎస్ ముద్దు, సిపిఎస్ అంతం జేఏసీ పంతం అంటూ ఉద్యోగుల పెద్ద ఎత్తున నినాదాలతో కలెక్టరేట్ ఆవరణ దద్దరిల్లింది, అనంతరం అదనపు పాలనాధికారి నగేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ విట్టల్, టీఎన్జీవో, టీజీవో, ట్రేస, ఎస్ టి యు, యుటిఎఫ్, అధ్యక్ష కార్యదర్శులు మీనికే రాజ్ కుమార్, నాగభూషణం, మహేందర్ గౌడ్, రాజగోపాల్ గౌడ్, పద్మారావు, చరణ్ సింగ్, శ్రీనివాస్, పోచయ్య, టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పజాలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, క్రీడల కార్యదర్శి గోపాల్, ప్రచార కార్యదర్శి నర్సింలు, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, మెదక్, నర్సాపూర్, అల్లాదుర్గ్, ఏడుపాయల వనదుర్గ మరియు రామాయంపేట యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రామా గౌడ్, శేషాచారి, ధర్మాచందర్, సూర్య శ్రీనివాస్, ప్రభాకర్, ప్రశాంత్, టి పి ఎస్ ఎఫ్ అధ్యక్షులు కుమార్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు నగేష్, సంతోష్, శ్రీకాంత్, ప్రవీణ్, నవీన్, క్లాస్ ఫోర్త్ యూనియన్ కార్యదర్శి రిజ్వానలి, పరమేష్, సోహైల్, వెంకటేష్, వేణు, ధనుంజయ్, వసతి గృహ సంక్షేమ అధికారులు శేఖర్, శ్రీనివాస్, శివరాం, జయరాజ్, యాదయ్య, ఉమా, భూలత, జ్యోతి, మంజుల, తదితర ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జిల్లాకు రాక



**జనగామ నవభూమి ప్రతినిధి:** నేడు ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.నిరుపేదలకు మెరుగైన వైద్య చికిత్స అందించే క్రమంలో ఉచితంగా సిటీ స్కాన్ సేవలు కూడా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నేటి నుండి అందు బాటులోకి రానున్నాయని కలెక్టర్ తెలిపారు.ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమం శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ చేతుల మీదగా నేడు మంగళవారం సాయంత్రం 4.30గంటలకు సిటీ స్కాన్ ప్రారంభోత్సవం జరగ నుందనితెలిపారు.ఈనేపథ్యంలో.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం కలెక్టర్,అదనపు కలెక్టర్ బెన్ష లోమ్తో కలిసి పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలనిచ్చారు. సిటీ స్కాన్ ప్రారంభోత్సవం సజావుగా జరగాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా శానిటేషన్ నిర్వహణ సరిగ్గా ఉండాలన్నారు.వివిధ విభాగాల సిబ్బందికి విధులను కేటాయించి సిటీ స్కాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు ఈకార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్ సూపరింటెండెంట్ జిల్లావైద్యశాఖ అధికారి వివిధ విభాగ డాక్టర్లు పాల్గొన్నారు.

## గుడివాడ విఘ్నేశ్వర స్వామి వద్ద మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

### ఇసుకేస్తే రాలనంత జన సందోహం!

### జన సందోహంతో కిక్కిరిసిపోయిన గుడివాడ చౌరస్తా!



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 01:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో గత కొద్ది సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా, భక్తిశ్రద్ధలతో, మేళ తాళాలతో, వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య వివిధ రకాల పూజలతో అలంకరణలతో అతి మహిమాన్వితమైన మహిమగల కొలువై ఉన్నటువంటి గుడివాడ విఘ్నేశ్వర స్వామి నూతన మండపం వద్ద దాతల సహాయ సహకారాలతో గుడివాడ విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో వైభవంగా వేలాదిమంది భక్తుల రాకతో సందడిగా మారి మహా ప్రసాదం అంటూ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు పుర ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

### భాజపా పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవి కుమార్



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 01:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని భాజపా మండల శాఖ తరుపున మండల అధ్యక్షులు మారం రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సానుకూలంగా స్పందించి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ,,పాలకుర్తిలో అధికారులతో మాట్లాడి స్థలాన్ని సేకరించి ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని,ప్రభుత్వ స్థలం ఎక్కడుందో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ,, ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధించే వరకు వదిలే ప్రసక్తే లేదన్నారు స్కూల్ కోసం ఎలాంటి ఉద్యమానికైన సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా మండల నాయకులు సోమేశ్వర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్

**కల్వకుర్తి,సెప్టెంబర్ 01,నవభూమిన్యూస్:**-కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కొత్తొల్ల చెన్నయ్య శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయ్యాయి ఇట్టి విషయాన్ని తెలుసుకొని మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ గాయపడిన వ్యక్తిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య పెరుమాళ్ళ విజయ్ పెరుమాళ్ళ సురేష్ కొత్తోల పరశురామ్ లు ఉన్నారు



## టెక్స్టైల్ పార్కు కార్మికుల కూలీ పెంచే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి



**సిరిసిల్ల సెప్టెంబర్ 1 నవభూమి బ్యూరో:** కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టి కలెక్టర్ గారికి వినతి పత్రం అందించిన టెక్స్టైల్ పార్క్ కార్మికులు వెంటనే యజమాలతో చర్చలు జరిపించి కూలి పెంచే విధంగా చర్యల తీసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడిని ఆదేశించిన కలెక్టర్ రేపటి వరకు కూలి సమస్య పరిష్కారం కాకుంటే బుధవారం రోజున చలో హైదరాబాద్ చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతాం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ ప్రైవేటు వస్త్రలకు సంబంధించిన కూలి పెంచాలని కార్మికులు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకుంది ఈరోజు సమ్మెలో భాగంగా కార్మికులందరూ పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు ఇట్టి ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ , జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల రమేష్ చంద్ర , గురజాల శ్రీధర్ లు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొని వెంటనే కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ కార్మికుల కూలీ పెంచే విధంగా చర్యలు తీసుకొని సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ , కార్యదర్శి కోడం రమణ , జెల్ల సదానందం , దూడం సంపత్ , ఆకు బత్తిని శ్రీకాంత్ , ఆడెపు రవి , సంపత్ , శ్రీనివాస్ , వెంకటేష్ , రంగయ్య , మహేష్ , ఆంజనేయులు , అంబదాస్ , భాస్కర్ , శ్రీధర్ , కనుకయ్య , సత్యనారాయణ , రమేష్ , అంబదాస్ , రాజేష్ , శంకర్ , వేణు , రాజశేఖర్ టెక్స్టైల్ పార్క్ కార్మికులు పాల్గొన్నారు

## గణపతి మండపం వద్ద లక్ష్మీ పూజలు,మహా అన్నదానం





**కాటారం,సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి గ్రామంలో గల లక్ష్మి దేవర ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సోమవారం రోజున వినాయకునికి మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు,అర్చనలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్ఛనల మధ్య కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు పూజారి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.అనంతరం గణపతి మండపం వద్ద మహా అన్న ప్రసాద వితరణ చేసారు.సుమారుగా ఐదు వందల మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.గణపతి నవరాత్రి ఉత్సవాల లో బాగంగా ఈ మండపం వద్ద ప్రతి రోజు ఒక కార్యక్రమం నిర్వహించబడునని కమిటీ సభ్యులు తెలియజేసారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కురుమిద్ద గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ చేసిన మాజీ సర్పంచ్



**కల్వకుర్తి,సెప్టెంబర్01,నవభూమిన్యూస్:**–నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన నూతన రేషన్ కార్డులను మాజీ సర్పంచ్ లాలుకోట దామోదర్ గౌడ్ సోమవారం రోజు పంపిణీ చేశారు.అనంతరం మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ మాట్లాడుతూ..రేషన్ కార్డుల కోసం ఎన్నో రోజులుగా కురుమిద్ద గ్రామానికి చెందిన ప్రజలు నూతన రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరైనట్లు మాజీ సర్పంచ్ తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**మహాముత్తారం సెప్టెంబర్01 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర డాకు నాయక్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారుగా అజ్మీర డాకునాయక్, అధ్యక్షులుగా గోక సదానందం, ప్రధాన కార్యదర్శిగా రొద్ద సురేష్, ఉపాధ్యక్షులుగా తోట కృష్ణ, గంధం రాజేష్, కార్యదర్శిగా చిడెం రవీందర్, కోశాధికారిగా పంతకాని సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోక సదానందం మాట్లాడుతూ.. మండలంలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల నివేషన స్థలాలతో పాటు ఇండ్ల మంజూరి కోసం పాటుపడతానని అన్నారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## 3 రోజుల్లో గోవులు,ఆవులను తరలించాలన్న మున్సిపల్ కమిషనర్



**సిరిసిల్ల సెప్టెంబర్ 1 నవభూమి బ్యూరో:** సిరిసిల్ల పట్టణంలోని గోవులు/ఆవుల యజమానులకు గోవులు/ఆవులను రోడ్లపైకి వదలడం ద్వారా పట్టణంలోని రోడ్లు, కూడల్ల దగ్గర, జంక్షన్ ల వద్ద ట్రాఫిక్ అంతరాయంతో పాటుగా పాదచారులు, వాహనదారులకు ఇబ్బంది కలుగుచున్నదని. అలాగే రోడ్లపై, జంక్షన్‌ల వద్ద ప్రమాదాలు జరుగుచున్నవని.ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి మూడు రోజుల లోగా గోవులు/ఆవులను తరలించగలరని తెలియజేశారు.లేనియెడల మీ గోవులు/ఆవులను మున్సిపల్ సిబ్బంది ద్వారా వేములవాడ రాజన్న ఆలయ గోశాలకు తరలించబడునని కమిషనర్ పురపాలక సంఘం, సిరిసిల్ల వారు తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 01:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజేందర్,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ,,జనగామ ప్రాంతంలో నిజాం నిరంకుషత్వ దోపిడీ పాలనకు వ్యతిరేకంగా 1946 నుండి 1951 వరకూ సాగిన విరోచిత వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనేకమంది వీరులు అమరులు అయినార నీ అన్నారు. ఇట్టి పోరాటంలో తొలి అమరుడుగా కడవెంటి దొడ్డి కొమురయ్య అగ్ర భాగాన నిలిచారు.పాలకుర్తి ప్రాంతంలో విసునూరు దొర రామచంద్రారెడ్డి సాగించిన ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటంలో ముందు భాగాన కడవెండిలో జరిగిన ర్యాలీలో కొమరయ్య ను పాల్గొనగా బాబు దొర కాల్చి చంపార నీ అన్నారు.బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అంటూ బ్రతుకులు ఈడ్చే రోజులు అవి . అటువంటి రోజులలో తెలుగు భాష కూడా మాట్లాడి నీయకుండా నిర్బంధం చేసిన పరిస్థితులలో భూసాములు తారస పడితే పేదలు చెప్పులు విడిచి చేతుల పట్టుకునీ నడిచే సందర్భాలు నెలకొన్న రోజులలో సాగిన పోరాటంలో షేక్ బందగి, నాను నాయక్ , చెన్నయ్య, మేకల వెంకటయ్య మొదలగు అనేకమంది పోరాటయోధులు అమరులైనారు.అట్టి పోరాట స్ఫూర్తితోనే భారతదేశంనకు 1947లో స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం నిజాం సంస్థానం నుండి 1948 సెప్టెంబరు 17న స్వాతంత్రం వచ్చినది. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రతి సంవత్సరం జనగామ జిల్లాలో సెప్టెంబర్ 1 నుండి 17 వరకు వారోత్సవాలుగా సిపిఎం పార్టీ నిర్వహిస్తుంది అని తెలిపారు. సెప్టెంబర్ 10న చాకలి ఐలమ్మ వర్ధంతి, అదేవిధంగా అన్ని గ్రామాలలో పార్టీ సెప్టెంబర్ 1న జెండా ఆవిష్కరణలు, ప్రజానాట్యమండలి కళాకారులచే ర్యాలీలు సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు.సెప్టెంబరు 17న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు రాష్ట్ర, కేంద్ర నాయకులు హాజరవుతారని అన్నారు.ఇట్టి బహిరంగ సభకు సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి బేబీ హాజరవుతారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా గురించి రైతులు ఎంతో ఆందోళనలు చేస్తున్నారని ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా నిమ్మకు నేరెత్తినట్లు ఉండడము సరైనది కాదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వము రైతుల పక్షపాతి అని రైతు ప్రయోజనాలే మా లక్ష్యం అని పేర్కొన్న ప్రభుత్వము యూరియా విషయంలో నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని పేర్కొన్నారు.గూడూరు, దడిదపల్లి, ఇరవెన్ను, పాలకుర్తి, తిరుమలగిరి, బొమ్మెర గ్రామాలలో పార్టీ జెండాల ఆవిష్కరణ జరిగిందని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు ఏదునూరి మదార్, బెల్లి సంపత్ ,సోమ సత్యం, ముసుకు ఇంద్రారెడ్డి నాయకులు గడ్డి సమ్మయ్య పనికిరా భాస్కర్ పనికిరా రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి అప్పచెప్పడం కేవలం కుట్రపూరిత చర్య

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు- దారమోని గణేష్



**కల్వకుర్తి,సెప్టెంబర్ 01,నవభూమిన్యూస్:**–కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై అసత్య ప్రచారం చేస్తూ కుట్రపూర్వక చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంది.దీనిపై దారమోని గణేష్ మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టును కుట్రపూరితంగా సిబిఐ కి కాంగ్రెస్ పార్టీ అప్పచెప్పుతుందనిఆరోపించారు .తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు ఒక దిక్సూచి లాంటిదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై అసత్య ప్రచారం చేస్తుందని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద కావాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు తెలంగాణను ఆంధ్ర నాయకులకు అప్పగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు..కాళేశ్వరం కోసం మరో ఉద్యమం చేయడానికి అయినా తెలంగాణ జాగృతి, బిఆర్ఎస్ పార్టీ సిద్ధమే అని అన్నారు.ఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆడుతున్న నాటకమన్నారు.అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావు అన్ని సాక్షాలతో సహా సమాధానాలు చెప్పిన రేవంత్ ప్రభుత్వం కుట్ర పూర్వకంగా కాళేశ్వరం సిబిఐ వికీ అప్పచెప్పడం దురదృష్టకారం అన్నారు.తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి నీళ్లు తెచ్చిన ఘనత కేసిఆర్ దే అని అన్నారు.బనక చెర్లకు నీళ్లు తీసుకుపోవడానికి కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు కుట్ర చేస్తూ ఆంధ్ర నాయకులకు పెత్తనం కోసం తొత్తులుగా మారినారు,ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణను ఆంధ్ర నాయకులకు అప్పజెప్పలని చూస్తే ఊరుకునేది లేదు.కాళేశ్వరం కోసం మరో ఉద్యమం చేయడానికి అయినా సిద్ధమే అని అన్నారు. కెసిఆర్ వల్లనే వచ్చిన తెలంగాణ బాగుపడుతుంటే చూడలేకుండా రేవంత్ ,బాబు ,మోడీ కావాలని కెసిఆర్ని బద్నాం చేస్తూ కెసిఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు సిబిఐ కి అప్పచెప్పారు.తెలంగాణ నీళ్లను ఆంధ్రకు తీసుకుపోవాలని కుట్ర చేస్తున్నారు. మెడిగడ్డ రెండు పిల్లర్లు కొంగితే రిపేరు చేస్తే సరిపోతుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొడుతాం.ఒకవైపు తెలంగాణ రైతంగం యూరియా సంక్షోభంలో ఉంటే ప్రజాక్షేత్రంలో తిరిగే ముఖం లేక స్థానిక ఎన్నికల్లో ప్రజల దృష్టిని మళ్లించేందుకు సిబిఐ విచారణని కొత్త నాటకానికి తెరతీశారు.తెలంగాణ ప్రజలు రేవంత్ ఆడుతున్న ఈ అటెన్షన్ డైవర్షన్ కుట్రలను అర్థం చేసుకొని ప్రజాక్షేత్రంలోని వాటిని అడుగడుగునా తిప్పికొడుతాం అన్నారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్రప్రదేశ్ జనాల కోసం రేవంత్ రెడ్డి ఆరాటం పడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని గణేష్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ జాగృతి నాయకులు అంజయ్య, శేఖర్ గౌడ్,పెరుమాళ్ళ కృష్ణ,ఆంజనేయులు,నరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు



**మెదక్ నవభూమి ప్రతినిధి :** మెదక్ జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. మెదక్ జిల్లా లో జరిగే నిమజ్జన పై జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అంతటా ఉన్న అన్ని పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి విభాగం అధిక అప్రమత్తతతో పనిచేయాలని ఆదేశించారు.ప్రతి నిమజ్జన ఘాట్ వద్ద పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని గణపతి నిమజ్జనానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలని రాత్రి వేళల్లో పర్యవేక్షణ కోసం స్పాట్‌లైట్లు, శక్తివంతమైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో షీ టీం సిబ్బంది అప్రమతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైనా అసభ్యకర ప్రవర్తన చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధాన నిమజ్జన ఘాట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ప్రత్యేక మానిటరింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నిమజ్జనం సమయంలో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని మద్యం సేవించి హంగామా చేసే వారిని వదిలి పెట్టబోమని, అలాంటి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు.పెద్ద విగ్రహాలను తరలించే సమయంలో ఎలక్ట్రికల్ వైర్లపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,అవసరమైతే విద్యుత్ శాఖ తో సమన్వయం చేసుకొని చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా ప్రజలు అందరూ నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకొవలని, పోలీసులకు సహకరించాలన్నారు.ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవడమే కాకుండా సామాజిక బాధ్యతతో కూడినవి కావాలి. ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరిస్తే, జిల్లాలో నిమజ్జనాలు విజయవంతంగా పూర్తవుతాయని అయన అన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం







**నేరేడుచర్ల సెప్టెంబర్ 01 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం శ్రీ కోదండ రామాలయంలో సోమవారం గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమాన్ని వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో హోమానికి కావలసిన పూజా సామాగ్రిని భక్తులతో ప్రదక్షిణలు చేయించి అనంతరం ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో మంత్రోచ్చారణ చేస్తూ వెయ్యి సార్లు గణపతి స్తోత్రాలను పఠించి పూజా సామాగ్రిని ఆహుతికి సమర్పించారు, నీరాజనం మంత్రపుష్పము పూర్ణాహుతి చేశారు, ఆలయ ప్రాంగణం మొత్తం గణపతి, శ్రీరామ నినాదాలతో మార్మోగింది, మొదట నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, శ్రీ వినాయక స్వామికి పంచామృతాభిషేకం చేశారు, స్థానిక ఎస్ ఆర్ కె అపార్ట్ మెంట్ లో కూడా లక్ష్మీ గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, ఈ కార్యక్రమాలలో శ్రీ కోదండ రామాలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ రవీందర్, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, పులిజాల వెంకటరమణరావు, ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, మా శెట్టి సైదయ్య, జగిని సురేష్, నిమ్మగడ్డ సుబ్బారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, జెట్టి వెంకన్న, వెంకట్ రెడ్డి,కొణతం లచ్చిరెడ్డి,తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, కొనతం సీతారాంరెడ్డి, రత్నం, ట్టా రంగారెడ్డి, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, భువనగిరి అంజయ్య, చిత్తనూరి రామకృష్ణ, కొణతం విజయలక్ష్మి, రంగనాయకమ్మ, పొనుగోటి శోభ, తడకమల్ల అరుణ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, పచవపద్మ, రత్తమ్మ, స్వాతి, సునీత, పూలమ్మ, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## పోతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు

### బమ్మెర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు గోపి



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 01:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బమ్మెర గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో,,పోతన జయంతి భాగవత ఉద్భవ దినం నీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహా కవి పోతన కు బమ్మెర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు గోపి నివాళులర్పించి మహా కవిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జోగు గోపి మాట్లాడుతూ..పోతన గొప్పతనాన్ని వివరిస్తూ గత మా బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి సూచన మేరకు మాజీ మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు బమ్మెర పోతనను 7.5 కోట్లతో పోతన మందిరాన్ని మరో బాసరగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అభివృద్ధి చేశారు.పోతన జయంతి ఉత్సవాలకు పూర్తి సహకారం అందించారు.మహాకవి పోతనకు గుర్తింపు కరువు అయింది రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇప్పుడు ఉన్న ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బమ్మెర పోతన సమాధి ని అలాగె గ్రామాన్ని అభివృద్ధి చేయకపోగా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పోతన మందిరాన్ని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షాన ధర్నా కైనా సిద్ధమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యేన్నకుస య్యాకయ్య,జంపాల రాజు,దేవసాని నరేష్,శివరాత్రి సోమయ్య,దేవసాని గట్టయ్య,బొంకురి యాకయ్య,ఏనుగుతల రవి,పల్లపు ఐలయ్య,వంగాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత బజార్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 1:** పురపాలక కేంద్రంలోని ఆక్రమణకు గురైన నేత బజార్ ని వెంటనే కబ్జాను కోరల నుండి పరిరక్షించాలని బిజెపి జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం, జిల్లా నాయకులు యన్నం శివకుమార్ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఇటీవల బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు కి నేత బజారుకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేయగా దానికి గాను ఆయన నేత బజారుని పరిరక్షించాలని స్వయాన ఉత్తరాన్ని ఇట్టి ఉత్తరాన్నిఉత్తరాన్ని ప్రజావాణిలో ఆదనపు కలెక్టర్ భాస్కర రావు వారు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల ఉపయోగాలు నాలుగు ఎకరాల నేత బజార్ అప్పటి టిడిపి ప్రభుత్వం మంజూరు చేయగా అట్టి భూమిని కొందరు తమదేనని కబ్జా చేశారని వారు అన్నారు.అందులో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , స్టేట్ కౌన్సిలర్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, నాయకులు బిక్షపతి, బలరాం ,శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## మహా కవి పోతన జయంతి వేడుకలో పాల్గొన్న రాపాక

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ

**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 01:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో శ్రీ పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో,,బమ్మెర పోతన జయంతి భాగవత ఉద్భవ దినం నీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోతన విగ్రహానికి పోతన సాహిత్య కళావేదిక ప్రధాన కార్యదర్శి దేవసాని ఉపేందర్, శ్రీరామదాసు భజన మండలి అధ్యక్షులు సోమసత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పూలమాలలు వేసి పోతనను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోతన సాహిత్య కళావేదిక ప్రధాన కార్యదర్శి దేవసాని ఉపేందర్ మాట్లాడుతూ.. పోతన గొప్పతనాన్ని గూర్చి భక్తి తత్వాన్ని,భక్తి రస పద్యాలను ఆలపించారు.అదేవిధంగా శ్రీరామదాసు భజన మండలి అధ్యక్షులు సోమసత్యం, బమ్మెర జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పోతన జీవితాన్ని గురించి వివరిస్తూ భక్తిరస పద్యాలను ఒక్కొక్కరు వినిపించక పోతనవిగ్రహం వద్ద భక్తితత్వం ఉట్టి పడింది.పోతన భజన మండలి భక్తులు, శ్రీరామదాసు భజన మండలి భక్తులు భజన చేయగా ప్రజలందరూ భక్తిరసంలో మై మరచిపోయారు.ఈ కార్యక్రమంలో పోతన భజన మండలి అధ్యక్షులు బొల్లం మల్లేష్,సామాజికవేత్త దేవసాని నరేష్,రాపోలు గట్టయ్య, కల్లెం నరసింహులు,బత్తిని సురేష్ బత్తిని సోమల్లు,నీరటి కొమురయ్య,మాంకాళి బిక్షపతి మిట్టపల్లి వీరభద్రయ్య,కొంగ సురేష్,మానుపాటి రాజు,మేడిద ప్రశాంత్, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
మంగళవారం
02, సెప్టెంబర్, 2025

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**సిరిసిల్ల సెప్టెంబర్ 1 నవభూమి బ్యూరో:** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్డీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్టర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చలో హైదరాబాద్..ఇందిరా పార్కులో మహా ధర్నా



**నేరేడుచర్ల సెప్టెంబర్ 01 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పిఆర్టియు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈరోజు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహక దినం మరియు చలో హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగిన మహా ధర్నాకు సిపిఎస్ రద్దుకు జరిగిన మహాధర్నా కార్యక్రమానికి హాజరైన నేరేడుచర్ల పిఆర్టియు మండల అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు పి ఆర్ టి యు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా కార్యదర్శి కీసర ప్రసాద్ జూకూరు శ్రీనివాస్ రౌతు సత్యనారాయ మండల అసోసియేట్ అధ్యక్షుడు మూలగుండ్ల వెంకటరెడ్డి పి ఆర్ టి యు సిపిఎస్ ఉపాధ్యాయులు నాయిని శ్రీనివాస్ బి నాగరాజ్ ఎన్ విజయకుమార్ వి నాగ శంకర్ సైదిరెడ్డ బి బి కోజి బి వెంకటేశ్వర్లు బి శ్రీనివాస జానకి రాములు నర్సిరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు

# పీఎంశ్రీ జడ్‌పిహెచ్ఎస్ నేరేడుచర్లలో ఐసిటి కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**నేరేడుచర్ల సెప్టెంబర్ 01 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పీఎంశ్రీ జడ్.పి. హెచ్.ఎస్ నేరేడుచర్ల నందు ఐసిటి కంప్యూటర్ ల్యాబ్ ను నేడు మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న కంప్యూటర్ విద్యను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరచుకొని విజ్ఞాన సముపార్థనలో ముందుండాలని కోరారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాలలో తిరిగి కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించుకోవడం,తద్వారా కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు డిజిటల్ విద్యకు ఇది ఎంతోఉపకరిస్తుందన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి నాగమణి అశ్రున్ ఎన్ వెంకటేశ్వర్లు భానుమతి జానయ్య యాదగిరి బాలు వినోద్ లాల్సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా



**నేరేడుచర్ల సెప్టెంబర్ 01 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం గౌరవ మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదేశానుసారము నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాలతో నేడు జిల్లా మండల కేంద్రంలో నేరేడుచర్ల మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి రాస్తారోకో కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తూరు సైదులు నాగండ్ల శ్రీధర్ మాజీ మార్కెట్ చైర్మన్ యశోద రాములు ఇనుపాల పిచ్చి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య రాపోలు నవీన్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ మాజీ అనంతల శ్రీను గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ మల్లెపంగు నాగరాజు రామస్వామి ఎంపీటీసీ సుదర్శన్ గురువయ్య మాజీ పాల్గొనడం జరిగినది

# మందుబాబులకు అడ్డాగా మండల విద్యాశాఖ కార్యాలయం



**నేరేడుచర్ల సెప్టెంబర్ 01 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. కార్యాలయానికి రక్షణ గోడ లేకపోవడం తో మందుబాబులు యదేచ్చగా రాత్రి వేళల్లో, సెలవు దినాల్లో తమ ఆవాసంగా ఏర్పాటు చేసుకొని తాగిన బాటిలతో తెచ్చుకున్న తినుబండారాలతో చిందరవందల చేసి వెళుతూ వస్తున్నారు.31న ఆదివారం కావడంతో మందుబాబుల సొంత అడ్డాగా మారిపోయింది. ఈ కార్యాలయానికి అనుకొని పోలీస్ క్వార్టర్స్ కూత వేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్న మందుబాబులు డోంట్ కేర్ అన్నట్లుగా వ్యవహరిస్తూ వస్తున్నారు.

సోమవారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది తరచూ ఇలా ఉండడంతో మండల ఎంఈఓ పోలీస్ అధికారికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మందుబాబుల కోసం నిర్ణీత స్థలాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇదే చగా ఎక్కడపడితే అక్కడ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు కార్యాలయాలు ఇతర ప్రైవేట్ ప్రాంతాలలో ఇలాంటి తంతు నడపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మిర్యాలగూడలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని

# నల్ల కండువాలతో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 1:-** కాళేశ్వరంపై వేసిన కమీషన్ రిపోర్టు మీద అసెంబ్లీలో జరిగిన చర్చలో ప్రతిపక్షాల గొంతునొక్కి కెటీఆర్, హరీష్ రావులను మాట్లాడనివ్వకపోవటంపై అదేవిధంగా తెలంగాణ సాధించిన కెసిఆర్ పై లేనిపోని అభాండం మోపి కాళేశ్వరంపై జరుగుతున్న కేసును సిబిఐకు అప్పజేప్పడంపై తీవ్రంగా ఖండించిన మిర్యాలగూడ బిఆర్ఎస్ శ్రేణులు మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు సూచన మేరకు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. నిరసనకు పార్టీ శ్రేణులు పాల్గొని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు మార్మోగాయి. రేవంత్ చిత్రపటాన్ని దగ్ధం చేసేందుకు యత్నించగా ఎస్ ఐ సైదిరెడ్డి అడ్డుకున్నారు.అనంతరం విజయసింహారెడ్డి మాట్లాడుతూ 6 దశాబ్దాల కలను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, అవతరణ అనంతరం 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండి , తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై అక్కసు వెళ్లగక్కుతూ ఇచ్చిన గ్యారెంటిలను అమలు చేయకుండా కాలం వెల్లడిస్తూ కాళేశ్వరం మీద లేని పోనీ పనికిమాలిన మాటలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి.మోహసిన్అలీ, ఎండి.యూసుఫ్, హాతిరాంనాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, ఎండి.షోయబ్, పద్మశెట్టి కోటేశ్వరరావు, ధీరావత్ రవినాయక్, కుర్ర శ్రీను నాయక్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎం పిటీసిలు, వార్డు ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం

# రాజ్యాంగ వ్యతిరేకం

### టీజిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 1:-** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. రవినాయక్ డిమాండ్ చేశారు.గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని బాబురావు, వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు.గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందినాడన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తు చేశారు. బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారన్నారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు. వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బాబురావు, వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయస్థానాల్లో కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను, షెడ్యూల్డ్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవుపలికారు. షెడ్యూల్ ప్రాంతంలో 100 శాతం స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా కొత్త జీఓ కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం లేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం, పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు, అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం, ప్రతి గిరిజన గూడెం, తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం, పోడు భూములకు హక్కులు కల్పిస్తాం, మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను ఏర్పాటు చేస్తాం, రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 15 రకాల హామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు బిజెపి, కాంగ్రెస్ పార్టీల మాయలో గిరిజనులు పడోద్దని విజ్ఞప్తి చేశారు.

## సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

# ఉద్యోగి హక్కును కాపాడాలి



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం భోజన విరామ సమయంలో ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లిలో ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ, పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఉద్యోగులకు వేసే బిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసిందన్నారు. ప్రజలకు సుమారు 30 సంవత్సరాలు సేవలందించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్మెంట్ అనంతరం గౌరవప్రదంగా జీవించే హక్కుతో పెన్షన్ పొందాలని స్పష్టంగా పేర్కొన్నారు.కానీ సిపిఎస్ విధానం ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిందని, చనిపోయిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు కనీసం ఆసరా పెన్షన్ కంటే తక్కువ మొత్తమే అందుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో సిపిఎస్‌ను రద్దు చేసుకునే అవకాశం ఉన్నా, అప్పటి ప్రభుత్వం కేంద్రానికి సిపిఎస్‌లోనే కొనసాగుతామని తెలిపిన విధానం న్యాయవిరుద్ధమని విమర్శించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీగా సిపిఎస్‌ను రద్దు చేస్తామని ప్రకటించినప్పటికీ, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉద్యోగులకు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్న సిపిఎస్‌ను తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు, ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాశ్, గొట్టిముక్కల పవన్ రాజ్, కుప్పం సూర్యతేజ, బానోతు శంకర్, గిద్దె శృతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వీపనగండ్ల సెప్టెంబర్ 2 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు వీపనగండ్ల మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా భన సంచాలు పేల్చారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ,,, కొల్లాపూర్ నియోజక వర్గంలో ఆయా మండలాలను కేసీఆర్ ఆశీస్సులతో అనేక అభివృద్ధి పనులు చేయించిన ఘనత మాజీ ఎమ్మెల్యే దక్కుతుందని అన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మాజీ రైతు సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య ,గ్రామ పార్టీ అధ్యక్షులు, వేణుమాధవ్ రెడ్డి,ఎత్తం బాలస్వామి, యువ నాయకులు ముంత శివ,కూరుమయ్య,యం.వేంకటయ్య,వి.నారాయణ రెడ్డి,యం.డి.సమీర్,నరేందర్,బాబు, రాము,శివ,దాము,సంగణమోని శేఖర్,యస్.సురేష్,రామచందర్, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వేదికగా అన్నప్రసాదం పంపిణీ

### దైవ భక్తితో అన్న ప్రసాదం స్వీకరించిన ప్రజలు





**నేరేడుచర్ల సెప్టెంబర్ 01 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో గల ఆర్కే కాంప్లెక్స్ వద్ద వరసిద్ధి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వరసిద్ధి గణపతి విగ్రహం రాచకొండ దినేష్ సింధు దంపతులు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైరెడ్డి జితేందర్ రెడ్డి నాగలక్ష్మి దంపతుల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ పట్వారి కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్పై రవీందర్ నాయక్, కొనతం చిన్న వెంకటరెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి, నాగండ్ల వెంకటేశ్వరరావు,నూకల సందీప్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్ చింతమల్ల జయ బాబు, నాగండ్ల శ్రీధర్ వెంకటరెడ్డి, సోమిరెడ్డి, ఐత సుమంత్, కట్ట రామారావు, అరి బండి సురేష్ బాబు, వెంగళరావు, కొనతం నాగిరెడ్డి, తాళ్ల సురేష్ రెడ్డి, చింతమల్ల సైదులు, తాళ్ల సురేష్ రెడ్డి,పాండు నాయక్, ఆకారపు వెంకటేశ్వర్లు, గెల్లి శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, గోల్లా శ్రీనివాస్, పమిడిమర్రి వాసు, మోహన రెడ్డి, అనిల్, కందిబండ రవి, నటరాజ్ గోపాలకృష్ణ పోతుగంటి సత్యనారాయణ గజ్జల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధంగా భూమి కొన్నాం ఆక్రమించేలేదు

### భూ కొనుగోలుదారులు రహీం, రిజ్వాన్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 1 :-** మిర్యాలగూడ పట్టణ శివారురెడ్డి కాలనీ భాగ్యలక్ష్మి రైస్ మిల్లు వెనక సర్వే నెంబర్ 741లోని 21 గుంటల భూమిని తాము చట్టబద్ధంగా కొనుగోలు చేశామని ఆక్రమించలేదని కొనుగోలు దారులు రహీం, రిజ్వాన్ లు సోమవారం స్థానికంగా జరిగిన విలేఖరుల సమావేశంలో వివరించారు. ఆదివారం హాజీ, ముబీన్, రహీం, జబ్బార్, రఫీ, కలిమ్, సత్తార్, మతిన్ లు తాము భూ ఆక్రమణ చేసినట్టు ఆరోపించడం ఆధార రహితం, అవాస్తవం, అబద్ధమని ఖండించారు. తాము ఒకటి రెండు సార్లు ల్యాండ్ సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ తొ సర్వే చేయించి, ఇసి తీసి, పహాణి పొంది, నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అసెస్మెంట్ (నాలా)చేయించి నవంబర్ 24, 2024లో పట్టాదారుడు పాలెటి కృష్ణమోహన్ రావు వద్ద కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని వారు అన్నారు. భూమి గురించి లీగల్ ఒపీనియన్ తీసుకుని, సర్వే చేయించి హద్దులు పెట్టించి కొనుగోలు చేశామని వారన్నారు. నాలా చెల్లించాం, వేకెన్ట్ ల్యాండ్ టాక్స్ చెల్లెస్తున్నామన్నారు. భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న వారు కావాలని సమస్యలు తీసుకు వస్తున్నారని పేర్కొన్నారు. మాపై ఆరోపణలు చేసిన వారే వారు చేసిన వెంచర్ లో రోడ్లు అమ్ముకున్నారని ఆరోపించారు. భూ వివాదంలో ఎంపీ రఘువీర్ రెడ్డి అండతొ చేస్తున్నారని ఆరోపించడం తగదని వారన్నారు. అసత్య ప్రచారం మానుకోవాలని వారు హితవు పలికారు.సమావేశంలో మధ్యవర్తి మహబూబ్ జానీ, మతిన్ లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కార్మికులందరికి అందించాలి

**మిర్యాలగూడ నవభూమి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులందరికి అందించాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల చట్టాలను నిర్వీరం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని వాటిని తిప్పి కొట్టాలని కోరారు. కేంద్రం తీసుకువచ్చే కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం అమలు చేసే పాత చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. అనంతరం ఇటీవల గాయాల పాలైన అంకెపాక జానయ్యకు యూనియన్ తరపున 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, యూనియన్ నాయకులు బిఎం.నాయుడు, మాజీ అధ్యక్షులు మంద రాజు, గోవర్ధన్రెడ్డి, నసీర్, బుచ్చిబాబు, వెంకన్న, శ్రీకాంత్ రెడ్డి, కనకమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.





## వైఆర్ఎం కళాశాలలో ఘనంగా గణేష్ నిమర్జన వేడుకలు

**కల్వకుర్తి,సెప్టెంబర్ 01,నవభూమి న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం జూనియర్,డిగ్రీ కళాశాలలో గణేష్ నిమజ్జనం మరియు ఉట్లు కొట్టె కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గౌరవ సిఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డిముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జూనియర్,డిగ్రీ కళాశాలలోగణేష్ నిమజ్జనం మరియు ఉట్లు కొట్టె కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికిసిఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డిముఖ్య అతిథులుగాహాజరయ్యారు.కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ సదానందం గౌడు, లెక్చరర్స్ ,విద్యార్థులు ముఖ్య అతిథులకు ఘనంగా చప్పట్లతో స్వాగతం పలికారు.విద్యార్థులు విద్యా విజ్ఞానంతో పాటు భగవంతుని యొక్క ఆశీస్సులు పొంది అనుకున్న సక్సెస్ను సాధించాలని సిఐ నాగార్జునసందేశం ఇచ్చారు.అనంతరము ఉట్ల కార్యక్రమాన్ని తాడు లాగి ప్రారంభించారు.ఉట్లు కొడుతున్న క్రమంలో విద్యార్థులు ఆహ్లాదకరంగా సప్పట్ల సందడిలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించడం జరిగింది.గర్ల్స్ విభాగంలో అంకిత,బయాస్ విభాగంలో పవన్ ఉట్టికోట్టి సక్సెస్ అయ్యారు.అనంతరం కళాశాల కరస్పాండెంట్ రాజేందర్,ప్రిన్సిపాల్ సదానందం గౌడు లెక్చరర్స్ ముఖ్య అతిథులను శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాదయ్య,బాలరాజ్, రామకృష్ణ,శ్రీనివాస్,ఉమేష్, శ్రీశైలం.ఇదమయ్య , హుస్సేన్,భాగ్యలక్ష్మి శరత్,వెంకటయ్య విద్యార్థులుపాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి యుడైస్ ప్లేస్‌లో నమోదు చేసుకోవాలి

**ఎంఇఓ బాలునాయక్**



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 1:-** ప్రతి విద్యార్థి యుడైస్ ప్లేస్ లో నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ కోరారు. సోమవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు మండల వనరుల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వివరాలు యుడైస్ ప్లేస్ లో నమోదు చేయగలరని, ఏడు సంవత్సరాల విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ పాఠశాలకు వచ్చి ఉచితంగా చేయించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఎపీపీఎఆర్ ఐడి జనరేట్ చేయ వలనని, ప్రతి పాఠశాల తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండాలన్నారు. పాఠశాల గుర్తింపు ఏ పేరుతో ఉన్నదో అదేవిధంగా పాఠశాలల బోర్డులు ఉండాలన్నారు. మూసివేసిన పాఠశాలలు రికార్డులు ఎంఆర్సి కేంద్రానికి అప్పగించవలెను లేనిచో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అడ్మిషన్ రిజిస్టర్లను అప్డేట్ చేసుకోగలరని ఎలాంటి ఆధారాలు లేకుండా పుట్టిన తేదీ మార్చకూడదని సమావేశంలో సూచనలు చేశారు. సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ఘనంగా టై అండ్ డై గణేష్ నిమజ్జనం

**లక్ష 18 వేల రూపాయలు పలికిన లడ్డు వేలం**



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 1:**భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం పంచమి రాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వెంకటేశం హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం లక్ష 18 వేల రూపాయలకు సంగం చంద్రయ్య దక్కించుకున్నారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్, ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ, నేతాజీయువజన సంఘం అధ్యక్షుడు గునీగంటి రమేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్,టై అండ్ డై ఉపాధ్యక్షులుఈపూరి ముత్యాలు, కుడికల రామనరసింహ, కోశాధికారి మంగళపల్లి రమేష్, సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, నాయకులు అంకం మురళి, భారత రాజేంద్రప్రసాద్ రమేష్,సూరపల్లి రవీందర్ , మంగళపల్లి రాజా రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసిన మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యేలు



**రామగిరి, సెప్టెంబర్ 01 (నవభూమి న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టులోనీ పార్వతి బ్యారేజ్ నుంచి జలాలు తీసుకువచ్చి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి పెద్దఎత్తున ర్యాలీ గా వెళ్ళి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే లు పుట్ట మధూకర్, దాసరి మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్.

## గణనాథుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**రామగిరి, సెప్టెంబర్ 01 (నవభూమి న్యూస్):** కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించు కున్నారు. ఈసందర్భంగా ఆది దేవుడికి పూజలు చేశారు.అనంతరం సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన భీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ రవి ని సన్మానించారు. ఆదిదేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పుట్ట మధూకర్ తెలిపారు. ఇటీవల రొంపికుంట గ్రామంలోనీ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కమ్మగోని భాస్కర్ ను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్‌ఎఫ్బిఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

◆ వీధి కుక్కలపై విస్తృత ప్రచారం కల్పించండి ◆ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



**మిర్యాలగూడ సెప్టెంబర్ 1:-** జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పాఠశాల విద్యార్థులకు కరపత్రాల పంపిణీ, ర్యాలీలు నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ కోరారు. సోమవారం ఆమె సంబందిత అధికారులు, ప్రత్యేక అధికారులు, ఆర్డిఓలతో టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పెద్ద ఎత్తున హోర్డింగ్ లు ఏర్పాటు చేయండి.జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం దరఖాస్తుల పరిశీలన వేగవంతం, పాఠశాల విద్యార్థులకు వీధి కుక్కలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని, దీనిద్వారా వారి తల్లిదండ్రులకు సమాచారం వెళుతుందని, అలాగే విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. దీంతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు వీధి కుక్కల వల్ల కలిగే నష్టాలు, వీధి కుక్కల స్టెరిలైజేషన్,వాక్సినేషన్, దత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గతవారం దేవరకొండ డివిజన్లో వీధి కుక్కల వ్యాక్సినేషన్ ,దత్తత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల ఆమె దేవరకొండ డివిజన్ అధికారులు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని అభినందించారు. ఇదేవిధంగా అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో కుక్కల వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్, కుక్కలను దత్తత తీసుకునే విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇందుకుగాను కుక్కల ప్రేమికులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటుకు తక్షణమే అంచనాలను రూపొందించి ప్రణాళిక తయారు చేసి పంపించాలని జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, మునిసిపల్ ప్రత్యేక అధికారి ఎం.నారాయణ్ అమిత్ ను ఆదేశించారు.పంచాయతీ శాఖ ద్వారా అన్ని గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల మున్సిపల్ అధికారులతో అనుసంధానం చేసుకొని కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్, దత్తతలకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.అన్నీ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు సైతం వారి మండలాలలో చెత్త, చెదారం, డంపింగ్ యార్డులు గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేయించాలని, అలాగే కుక్కలను గుర్తించి వాటికి వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్, దత్తతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.ఇటీవల జగిత్యాల జిల్లాలో మూడు సంవత్సరాల బాలుడు కుక్క కాటుకు గురై మరణించిన సంఘటన లాంటిది నల్గొండ జిల్లాలో జరగడానికి వీలులేదని, ఆ విధంగా అధికారులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తుల పరిశీలనలో వెనుకబడిన తహసిల్దార్లు దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి ఆర్డీఓలకు పంపించాలని, నల్గొండ, చండూరు, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీఓలు వారి వద్ద ఉన్న దరఖాస్తులన్నింటిని ఆన్లైన్ ద్వారా డిఆర్ఓ పంపించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి మాట్లాడారు.

## సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిందే



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు, సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ ఎండీ రఫీ, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సామ మల్లారెడ్డి మాట్లాడుతూ, 2004 నుండి అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ప్రపంచ బ్యాంకు ఒప్పందాల ఆధారంగా దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులపై అన్వయించారని, ఇది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు తీవ్రంగా నష్టం కలిగించే విధంగా మారిందని పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం సిపిఎస్ పరిధిలో ఉన్న వారికి గౌరవప్రదమైన జీవితం గడపడం కష్టమైందని, ఆసరా పెన్షన్ కంటే తక్కువ మొత్తమే అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు అవకాశం ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం సిపిఎస్ కొనసాగుతుందని కేంద్రానికి తెలియజేయడం తగదని వారు విమర్శించారు. యుపిఎస్ విధానం కూడా ఉద్యోగుల పక్షాన కాకపోవడంతో, దేశవ్యాప్తంగా పిఎఫ్ఆర్డిఎ చట్టాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు సిపిఎస్ రద్దును వెంటనే ప్రకటించి, పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని స్పష్టం చేశారు. పెన్షన్ భిక్ష కాదు, ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ, ఈ హక్కును అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాప్రతినిధులు పదవిలో ఒకరోజు ఉన్నా జీవితకాలం పెన్షన్ పొందుతుంటే, 30 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవచేసిన ఉద్యోగులకు మాత్రం పెన్షన్ లేకపోవడం శోచనీయమని విమర్శించారు.ప్రస్తుత ఆర్థిక సమస్యల నేపథ్యంలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, పెండింగ్ డి.ఎ.లను విడుదల చేయాలని, పిఆర్సీ నివేదిక తెప్పించి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తప్పినట్లయితే జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ జిల్లా నేతలు ఏ. మురళీకృష్ణ, షేక్ యాకూబ్, టిపిటిఎఫ్ అధ్యక్షులు బలాష్టి రమేష్, చుంచు శ్రీశైలం, మైస శ్రీనివాస్, మైస నాగయ్య, కాగితపు వీరయ్య, వీరు నాయక్, దేవేందర్ రాజు, కిరణ్ సింగ్, మైసూర్ రోహిత్, కొప్పు ప్రసాద్, నాగ ముని, రమేష్, ఫిరోజ్, విజయ్ కుమార్, లక్ష్మీ తదితర ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనను విజయవంతం చేశారు.

## వ్యవసాయదారు రైతులకు కలెక్టర్ న్యాయం చేయగలరు



**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని జనగామ,దేవర్పుల,కొడకండ్ల, రఘునాథ పల్లి,లింగాల ఘనపూర్ మండలాలకు చెందిన వ్యవసాయ దారు రైతులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ న్యాయం చేయగలరని కోరుతూ సోమవారం ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగినదని ఆర్టీఐ అండ్ హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా కార్యదర్శి,కత్తుల.రాజు కోరారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జారీ అయిన రెఫరెన్స్ ఈ4/1280/2023తేది 14డిసెంబర్2023ప్రకారం,వాఘ్రూయ్అడ్వకేట్, హైదరాబాద్తో దాఖలు చేయబడిన ప్రాతినిధ్యాల ఆధారంగా,%×%.ఏ.న%శీ%బర్307/2022(ఓఎన్.నెంబర్ 18/1963)లో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఆదేశాల ప్రకారం, జనగామ జిల్లాలోని స్టేషన్ గణపురం మండలం(వ్యవసాయప్రధానమైన రూరల్ మండలం),జనగామ, దేవరుప్పుల, కోడకండ్ల, లింగాల ఘనపూర్, రఘునాథపల్లి మండలాల్లోని భూములపై లావా దేవీలు నిషేధించబడ్డాయని తెలిపారు.గత50సంవత్సరాలుగా భూమిని సాగు చేస్తున్నామని, ఎలాంటి నోటీసువిచారణలేకుండా సర్వే నంబర్లను హోల్డ్‌లో పెట్టి, అమ్మకం కొనుగోలు ఆపడం చట్ట విరుద్ధమని ఇదినాచురల్ జస్టిస్‌కు విరుద్ధమని.హక్కులను తొలగించడం సమంజసం కాదని సంబంధిత అధికారులు విచారణ చేసి తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నామని కత్తుల.రాజు తండ్రి బుచ్చయ్య, సముద్రాల గ్రామం స్టేషన్ఘనపూర్ మండలం, జనగామ జిల్లాకు చెందిన బాధిత రైతునని తెలిపారు సంబంధిత పత్రాలు అందుబాటులో ఉన్నాయని ఇంకా ఈసమస్య కోసం అధికారులు,అధికార,ప్రతిపక్ష పార్టీల నాయకులందరూ కలసి సమిష్టిగా సహకరించి, నిరుపేదలైన రైతులందరికీ న్యాయం చేయగలరని కోరుతున్నామన్నారు.ఈసమస్య ఒకవ్యక్తికి,ఒకఊరుకు సంబంధించి సమస్య కాదని, కొన్ని మండలాల సమస్య మాత్రమే కాదని,ఇది మొత్తం జనగామ జిల్లా స్థాయి సమస్యగా భావించి, అందరూ ఏకమై సహకరిస్తారని ఆశిస్తున్నా మన్నారు.ఈభూమి వివాదాలు రైతుల జీవనాధారాన్ని ప్రభావితం చేస్తున్నాయి కాబట్టి, అధికారులు రాజకీయనాయకులకుఅతీతంగా, సమస్య పరిష్కారం కోసం కలసి పనిచేసి, రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఇది సమాజంలోని అన్ని వర్గాలు ప్రభుత్వఅధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీల నాయకులు సమన్వయంతోమాత్రమేసాధ్యమ వుతుందని ఆర్టీఐ అండ్ హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా కార్యదర్శి కత్తుల.రాజు ప్రాధేయ పడుతున్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళా ఉత్సవ్ - 2025 పోటీలు

◆ భారతీయ సాంస్కృతిక వైభవానికి విద్యార్థుల వేదిక



**కాటారం,సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:**భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో, ఎన్సీఈఆర్టీ సమన్వయంతో, జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో సోమవారం రోజున కాలా ఉత్సవ్ %-% 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయి విద్యార్థుల దృశ్యకళలు,ప్రదర్శన కళలు, సాహిత్యకళలు వంటి విభాగాలలో ప్రతిభను వెలికి తీయడం ప్రధాన ఉద్దేశ్యం.జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులు చిత్ర లేఖనం,శిల్ప కళిత్సవం,నృత్యం,సంగీతం,నాటకం, జానపద కళలు వంటి రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మండల విద్యాధికారి శ్రీదేవి,కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం,ధన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీల్ లు పాల్గొన్నారు.పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గౌరోజు సంతోష్,రామిల్ల రాకేష్ ,పుల్లూరి మహేశ్వర్ రావు, రజినీకాంత్ లు వ్యవహరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ,"కళా ఉత్సవ్ ద్వారా విద్యార్థుల సృజనాత్మకత తో పాటు, భారతీయ సంస్కృతి,సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుంది.ఈ వేదిక ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను జాతీయ స్థాయికి చాటు కోవచ్చు అన్నారు.ఈ పోటీల విజేతలు జిల్లాలో జరిగే కళా ఉత్సవ్ లో పాల్గొనే అవకాశం పొందుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్,రాజునాయక్,గండు రాజబాపు,సుదర్శన్, నరివెద్ది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## రాఘవేంద్ర లిటిల్ హన్స్ హైస్కూల్‌లో మాక్ ఎలక్షన్




**జన్నారం, నవభూమి:-** మండల కేంద్రంలోని రాఘవేంద్ర స్కూల్ హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్ ఎంపిక కొరకై స్కూల్ లో మాక్ ఎలక్షన్స్ సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రెసిడెంట్ శ్రీమతి ప్రమీల ప్రభాకర్, మొదటి ఓటు వేయగా స్కూల్ చైర్మన్ శ్రీ ఎర్ర చంద్ర శేఖర్ మరియు శీల రమేష్ , కరస్పాండెంట్ శ్రీ ఎర్ర సంపత్, స్కూల్ డైరెక్టర్స్ శ్రీ ఎర్ర మహేష్ , ఎర్ర నరేష్ ఓటును వినియోగించు కున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎదులా పురం శ్రీనివాస్, అకాడమిక్ డీన్ శ్రీమతి హేమలత షిండే అలాగే స్కూల్ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది వారి వారి ఓటును వినియోగించు కున్నారు.

## అప్పుడే మంచిగా ఉండే పైలెట్ కార్యక్రమం ప్రారంభం



**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలోని స్థానిక రాజీవ్ చౌక్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ఆదేశానుసారం సోమవారం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ అప్పుడే మంచిగా ఉండే అను పైలెట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేరుగా ప్రజల నుండి ఫిర్యాదుల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్,అలుగుల సత్తయ్య, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదేలు, జిలకర మహేష్, అనిల్ రావు, వార్డు ఇన్చార్జి లు నండిపేట సదానందం, వేనంక శ్రీనివాస్, చంద్ర మొగిలి,వేముల వెంకటేష్,పిల్లి సతీష్,కలవల సతీష్, యువ నాయకులు రామిడి లక్ష్మీ కాంత్, చంద్ర కిరణ్, గోనె రాజేందర్, కొండ కుమార్, శివ, కుర్మ దినేశ్, దేవి సాయి కృష్ణ,సురేష్,సాయి, మహిళా నాయకురాల్లు పూరెల్లి రాజేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.

## హిందూ ప్రిన్స్ యూత్ వినాయక విగ్రహాన్ని దర్శించిన జిల్లా ఎస్పీ



**సిరిసిల్ల సెప్టెంబర్ 1 నవభూమి బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణానికి చెందిన బద్దం ఎల్లారెడ్డి నగర్ లోమరియు టౌన్ సిఐ కృష్ణ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఇండియాకూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన వరంగల్ ఎంపీ



**జనగామ నవభూమి ప్రతినిధి:**ఇండియకూటమికి చెందిన ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్రెడ్డిని వరంగల్ ఎంపి,డాక్టర్.కడియం.కావ్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 9నజరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్‌లో ఎంపీల మద్దతు కోసం పర్యటించారని, ఈసందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందనీ వరంగల్ ఎంపి తెలిపారు.ఈ భేటీ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ, రాజ్యాంగం పరిరక్షణ పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి అభ్యర్థి కూటమికి ట్రంప్ కార్డుగా నిలుస్తారని అన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



**కాటారం,సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అర్బన్ రెసిడెన్షియల్ బాలుర కళాశాలలో సోమవారం రోజున కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి సందర్శించి తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ,పాఠశాల సిబ్బందికి సంబంధించిన పలు రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు.తరగతి గదులు,వంటశాల,డైనింగ్ హాల్,హాస్టల్ చుట్టూ ప్రక్కల పరిసరాల పరిశుభ్రత పట్ల కలియ తిరుగుతూ పరిశీలించాడు.పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది విద్యార్థుల పట్ల,కళాశాల పట్ల చూపెడుతున్న సమిష్టి కృషి పై సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ నిర్వహణలో ఇంకా మెరుగుదల కోసం పాఠశాల ప్రిన్సిపల్ కు,సిబ్బంది కి కొన్ని సూచనలు సలహాలు సూచించారు.విద్యార్థులతో కలిసి బోజనాలు చేశారు.తరగతులు బాగా జరుగుతున్నాయా,భోజనం బాగుంటుందా, మినరల్ వాటర్ ఇస్తున్నారా,ఉపాధ్యాయులు ప్రతిరోజూ హాజరవుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.వంటశాలలో తనిఖీలు నిర్వహించి వండిన వంటలను తనకీలు నిర్వహించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్,పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొరల పట్టాలను తక్షణమే రద్దు చేయాలి

**భూపాలపల్లి,సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** దొరల పట్టాలను రద్దు చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం రోజున నిమ్మగూడెం రైతులు ధర్నా చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలో 1956 సంవత్సరంలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే చేసి 900 ఎకరాలు కేటాయించగా గిరిజనులు, హరిజనులు, బలహీన వర్గాలకు చెందినవారు సాగు చేసుకుంటున్నారు.ఆ కాలంలో సర్వేయర్ జగన్నాథ రావు నిజామాబాదు కు చెందిన అటవీ శాఖ అధికారి గ్రామాల్లో ఉన్న ప్రజలకు తెలియ జేయకుండా,వారి బంధువుల పేర్ల మీద 600 ఎకరాలు పట్టాలు చేసుకున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న న్యాయం జరగ లేదని,అక్రమంగా పట్టాలు చేసుకున్న దొరల పట్టాలను రద్దుచేసి సాగులో ఉన్న గిరిజన, హరిజన,బలహీన వర్గాల చెందిన వారికి పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు కలెక్టరేట్ ముట్టడించడంతో ఉద్రిక్త పరిస్థితిలు ఏర్పడ్డాయి. పోలీసులు అడ్డుకొని రైతులను కలెక్టర్ కు కలిపించారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,ఐత బాపు ఆదివాసి సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లాల కో కన్వీనర్, హట్కర్ తారాబాయి మాజీ సర్పంచ్,కండెల సమ్మక్క,తడన్ల దాసు,హట్కర్ కిషన్,వాంకుడోత్ రాజారాం,ఆవుల రాజేందర్,జాడి రాజేష్,ఆరిగిల్ల కవిత,150 మంది ప్రజలు పాల్గొన్నారు.





## శిక్షణ పూర్తైన సర్వేయర్లకు కలెక్టర్ ధృవీకరణ పత్రాల పంపిణీ



**జనగామ నవభూమి ప్రతినిది సెప్టెంబర్(01)** శిక్షణ పొంది అర్హత సాధించిన 48మంది సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలను సోమవారం అందజేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ఏ.ఓ శ్రీకాంత్, సర్వే శాఖ ఎడి మన్యం కొండ, సర్వేయర్లు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలోని గణేశుని వద్ద మహా అన్నదాన కార్యక్రమం





**మహాముత్తారం ఆగష్టు01 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో రైజింగ్ యూత్ ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రంగు లక్ష్మి వారి కుమారుడు రంగు రామకృష్ణ ప్రత్యూష దంపతులు మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రంగు పద్మ శంకరయ్య, శ్రీపతి పద్మ, మాచర్ల శైలజ, రైజింగ్ యూత్ సభ్యులు కోడూరి సతీష్, రంగు సందీప్, వేముల మధుకర్, వేముల ఓంకార్, రంగు శివ, సాయి, కోడూరి హర్ష, దామరకుంట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 'నానో యూరియా' వాడకం పై ముమ్మర ప్రచారం



**కాటారం,సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో నానో యూరియా వాడడం వలన కలిగే ప్రయోజనాల గురించి వ్యవసాయ శాఖ అధికారులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని డీసీఎంఎస్ లు,పిఏసిఎస్,ఆగ్రో రైతు సేవా కేంద్రాలలో మరియు ఎరువుల లైసెన్స్ ఉన్న అన్ని ఎరువుల దుకాణాల లో,మండలంలోని అన్ని డీలర్ల అవుట్ లెట్లు ముందు నానో యూరియా వాడడం వలన ఉపయోగాల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. రైతులకు నానో యూరియా వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ పాల్,కాటారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు,రైతులు,ఎరువుల దుకాణాల యజమానులు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్జిఎఫ్ఐ క్రీడోత్సవాలు

**మహాముత్తారం సెప్టెంబర్ 1 నవభూమి:** మహాముత్తారం మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 10వ తేదీన జడ్.పి.హెచ్.ఎస్ మహాముత్తారంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) క్రీడోత్సవములు నిర్వహించబడతాయని స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా మండల కన్వీనర్ కొంకెర జ్యోతి తెలిపారు. ఈ క్రీడా పోటీలకి అండర్ 14 అండర్ 17 వయస్సు గల బాల బాలికలు పాల్గొని క్రీడోత్సవాలని విజయవంతం చేయవలసిందిగా కోరారు. బలబాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో ఆటలు నిర్వహించబడతాయని అన్నారు. ఇట్టి ప్రోగ్రాం షెడ్యూల్ క్రీడోత్సవ నిర్వహణ కమిటీ మండల విద్యాశాఖ అధికారి మండల రవీందర్ రెడ్డి, మహాముత్తారం, మీనాజీపేట, ములుగుపెల్లి కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు సురేందర్, సతీష్ ప్రకాష్, సాంబశివరావు లతో పాటు వివిధ పాఠశాలల పీఈటీలు ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగిందని తెలిపారు.




# ప్రజలందించిన ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తాం

**జనగామ నవభూమి ప్రతినిధిసెప్టెంబర్(01)** ప్రజలందించిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపుకలెక్టర్లు (రెవెన్యూ) బెన్షా లోమ్,( స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలసి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వినతుల(69) దరఖాస్తులను కలెక్టర్ స్వీక రించారు నర్మెట్ట మండలం నర్మెట్ట గ్రామానికిచెందిన14సంవత్సరాలు గల దేవర ధృవిత్ రెడ్డి దరఖాస్తును అందిస్తూ తల్లి చనిపోయిందని, తండ్రి పట్టించు కోవడంలేదని చదువుకునేందుకు సోషల్ వెల్ఫేర్ గురుకులంలోసీటు ఇప్పించగలరని విజ్ఞప్తి చేశారు.జనగామ మండలం పసరమడ్ల గ్రామానికిచెందినమిదవక.సునీత కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నానని ఉండేందుకు ఇల్లు కూడా లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నీడ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామానికి చెందిన జస్విక తండ్రి యాదగిరి ఆత్మకూరు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నానని పాలకుర్తి, నర్మేటలోని గురుకులంలో సీటు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.జనగామ మున్సిపల్ పరిధికి చెందిన సంఘ వెంకటేష్ దరఖాస్తు అందిస్తూ, ఇంటి చుట్టూ నీరు నిలుస్తున్నందున అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నామని సమస్యను పరిష్కరించాల్సిందిగా



దరఖాస్తు అందించారు.తరిగొప్పుల మండలంలోని అక్క రాజుపల్లి గ్రామానికి చెందిన పుష్ప భర్త కృష్ణయ్య దరఖాస్తు అందిస్తూ భర్త చనిపోయారని నలుగురు కుమార్తెలతో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని కూలి పనులపై జీవిస్తున్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్అధికారులనుఆదేశించారు.ఈసమావేశంలో జనగామ స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,కలెక్టరేట్ ఏ.వో.శ్రీకాంత్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులతో పనిచేయించే బాధ్యతా కలెక్టర్లు తీసుకోవాలి

**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని అధికారులతో పనిచేయించే బాధ్యతలను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దనసరి అనసూయ(సీతక్క) తదితర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాకలెక్టర్లతో భారీ వర్షాలతో జరిగిన నష్టంతో పాటు ప్రభుత్వఅభివృద్ధి కార్య క్రమాలపై సమావేశం నిర్వహించారు. జనగామ నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్లు(రెవెన్యూ) బెన్షా లోమ్, (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జిల్లాఅధికారులు పాల్గొన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆస్తి,ప్రాణ నష్టంతో పాటు దెబ్బ తిన్న రోడ్లు, భవనాలు, విద్యుత్, నీటిపారుదల కాలువలు,రైతులకు జరిగిన పంటనష్టం,పశువులుచని పోవడం,వరదలకు కొట్టుకు పోయిన వాటి గుర్తింపు ప్రక్రియను



తక్షణంచేపట్టాలన్నారు.సంబంధిత శాఖల అధికారులు నివేదికలు రూపొందించాలని, అనుమతి పొందినేషనల్ డిజాస్టర్ క్రింద చేపట్టి పనులు పూర్తిచేయా లన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ,.జిల్లాలో భారీ వర్షాల వలన కలిగిన నష్టంపై అంచనాలురూపొందించితక్షణమే నివేదికలు అందజేయాలన్నారు.ఈవీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,జిల్లా అధికారులు, నీటిపారుదల, ఇంజనీరింగ్,వైద్య,విద్యుత్,వ్యవసాయ, ఉద్యానవన,పంచాయతీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

### జిల్లా ముదిరాజ్ మహాసభ యువత

# నూతన అధ్యక్షులుగా కుంభం చందు ముదిరాజ్

**కల్వకుర్తి,సెప్టెంబర్ 01,నవభూమిన్యూస్:-** తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువత జిల్లా అధ్యక్షుడిగా చందు ముదిరాజ్ ను నియమించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్. మరియు నాగర్ కర్నూల్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు నూకం వెంకటేష్ ముదిరాజ్.రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ నిజాయితీ కష్టపడేతత్వం ఉన్న వ్యక్తి చందు ముదిరాజ్ ని జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో నూతన యువత అధ్యక్షుడిగా నియమితులైన చందు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థికంగా,రాజకీయంగా వెనకబడిన నా ముదిరాజ్ జాతిని, యువతని చైతన్యపరిచేందుకు శాయశక్తుల




ప్రయత్నిస్తానని, ముదిరాజ్ కుల బంధువుల సమస్యలపై పోరాడుతానని, కష్టాల్లో నా జాతి వెంట ఆసరాగా నిలబడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ ముదిరాజ్,ఫిషరీస్ నాగర్ కర్నూల్ జిల్లా డైరెక్టర్ గొడుగు భాను చందర్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్, నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యదర్శి పుట్ట వెంకటయ్య ముదిరాజ్, ఎఫ్ సి ఎస్ యంగంపలి అధ్యక్షులు రామస్వామి ముదిరాజ్, ఎఫ్ సి ఎస్ జిల్లెల అధ్యక్షులు జంగయ్య ముదిరాజ్, ఎఫ్ సి ఎస్ మార్జాల అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్.పరమేష్ ముదిరాజ్, చంద్ర శేఖర్ ముదిరాజ్, సాయి ముదిరాజ్, శివ ముదిరాజ్,మణి ముదిరాజ్,శ్రీకాంత్ ముదిరాజ్, శివ సాయి ముదిరాజ్, వినయ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడి చిత్తడి, ప్రయాణం సాగేది ఎలా?

◆ మున్సిపల్ కమిషనర్, ఏఈకు వినతిపత్రం అందజేసిన కాలనీ వాసులు ◆ కాలనీ సమస్యలు పరిష్కరించండి

**కల్వకుర్తి,సెప్టెంబర్ 01,నవభూమిన్యూస్:-** కల్వకుర్తి మున్సిపాలిటీ లోని బలరాం నగర్ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ రోడ్డు లో నెలకొనీ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీ వాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్, ఏఈ లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వసూలు మాట్లాడుతూ...ఏండ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోలేక పోయాయన్నారు.కాలనీకి కుర్మిద్దా గ్రామం వెళ్లే దారి కూడ ఉండటం ద్వారా అధికారుల సమన్వయ లోపంతో పట్టించుకోలేక ఏండ్లు గడుస్తున్నాయన్నారు.కిలోమీటర్ మేర గుంతల రోడ్డులో అవస్థల ప్రయాణం ఆయాసంగా మారిందన్నారు.ఈ రోడ్డు 8 గ్రామాలను కలుపుతుందన్నారు. వర్షం పడితే ఈ రోడ్డు, రోడ్డు ఇంట్ల ప్రయాణం కాలనీలు చిత్తడిగా మారి భారి గుంతలు ఏర్పడ్డాయన్నారు.తాత్కాలిక మరమ్మాతులైన చేపట్టాలని మున్సిపల్ అధికారులకు విన్నపించుకున్నారు. మౌలిక వసతుల్లో అనునిత్యం సమస్యలతో సతమవుతున్నమన్నారు. నెలలు, ఏండ్లు గడుస్తున్నాయే తప్ప సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందనీ, ఈ కాలనీలో దాదాపు 40 ఇండ్లు ఉంటాయన్నారు.కాలనీలలో పురపాలక శాఖ కు సంభందించినటువంటి పరిశుభ్రత కార్యక్రమాలు కూడ జరగటం లేదన్నారు.ఈ చిత్తడి,



మురుగు,మురికి నీటిపై దోమలు వేగంగా వృద్ధి చెందుతుండటంతోఅపరిశుభ్రతకు గురై పెద్దలు, చిన్నారులు రోగాల భారిన పడుతూ ఆసుపత్రుల చుట్టు ప్రదక్షిణాలు చేస్తున్నామన్నారు.సిసి రోడ్లు, మురుగు కాల్వల వ్యవస్థ, తాగునీటి సరఫరా,పారిశుధ్య నిర్వహణ లేక అవస్థల పాలవుతున్నమన్నారు.చిన్నారులు, పెద్దలు పాటశాలలకు, కల్వకుర్తి టౌన్ లోకి వెళ్ళాలంటే ఈ గుంతల రోడ్డులో అవస్థలు పడుతున్నామన్నారు.ఈ గుంతల ప్రయాణంలో తరచూ వాహనాలపై నుంచి కింద పడ్డ సందర్భలు అనేకమని అన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌కు వ్యతిరేకంగా మహా ధర్నా

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 1:-** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) వ్యతిరేకిస్తూ సోమవారం హైదరాబాద్ ఇందిర పార్కు ధర్నా చౌక్ వద్ద చేపట్టిన మహా ధర్నాకు మిర్యాలగూడ పట్టణ పరిసర మండలాల నుంచి భారీగా ఉద్యోగులు ఉపాధ్యాయులు నల్ల షర్టులు ధరించి తరలి వెళ్లారు. రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ తీసుకున్న ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నల్గొండ కలెక్టరేట్ ఎదుట నిరసన అనంతరం టీఎన్జీఓస్ డివిజన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిరసన ధర్నాకు ఉద్యోగులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో టీఎన్జీఓస్ అర్బన్, రూరల్ అధ్యక్షులు టి.గంగ పుత్ర సైదులు,డి




నారాయణా, స్వామి, కార్యదర్శులు వి.మధుసూదనచారి, ఎండి నుస్రత్అలి, జేఏసీ వైస్ చైర్మన్ ఎండి.అజీమొద్దీన్, కోశాధికారి డి.కృష్ణనాయక్ , సహాధ్యక్షులు జానీ పాష, నాగేందర్, వెంకటేశ్వర్లు, నరసింహ, జానకమ్మ, రషీద, పిఆర్టియు త్రిపురారం మండల శాఖ ఆధ్వర్యంలో మండల బాధ్యులు పులిపాటి సత్యనారాయణ, నరసింహ స్వామి, హఫీజ్ రామ నర్సయ్య,విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, పున్నయ్య, హుస్సేన్, కోటేష్, చిరంజీవి పాల్గొన్నారు

## అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లాఅధికారులతోజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్లతో కలిసి సోమవారంప్రాధాన్యతఅంశాలను సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులనుఆదేశించారు.జిల్లాప్రభుత్వఆసుపత్రిలో సిటీ స్కాన్ ప్రారంభోత్సవం ఉన్నందున తగిన ఏర్పాట్లను సంబంధిత వైద్య ఆధికారులుచేపట్టాలన్నారు.జిల్లాలో పంపిణీ చేస్తున్న యూరియా సరఫరా పకడ్బందీగా జరగాలని,నిరంతరం పర్యవేక్షణ ఉండాలని వ్యవసాయఅధికారులు తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.వర్షాలు నిరంతరంగా కురుస్తున్న నేపథ్యంలో రాబోయే సీజనల్ వ్యాధులకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిశుభ్రతనుపాటించి వైద్యశాలల్లో మందులు అందు బాటులో ఉంచాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలన్నారు.ఈసమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు బెన్షాలోమ్,పింకేష్కుమార్ ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**కాటారం,సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** సీపీఎస్ అంతం పీఆర్టీయు పంతం అనే నినాదంతో పీఆర్టీయు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగిన మహాధర్నాలో కాటారం మండల పీఆర్టీయు నాయకులు ఏ.రవీందర్,అనపర్తి తిరుపతి, టి.సంపత్ మరియు ఉపాధ్యాయులు భారీ ఎత్తున పాల్గొన్నారు.సోమవారం రోజు జరిగిన మహాధర్నా లో వేల సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావడంతో ధర్నా చౌక్ అంతా జన సంద్రోహరంగా మారిందని,ఉద్యమం ఉధృతం కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.




## మాకు దేవుణ్ణి వేడుకునే అర్హత కూడా లేదా...!

### కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జక్కు శ్రావణ్ ఆవేదన



**కాటారం,సెప్టెంబర్ 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం రోజున కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జక్కు శ్రావణ్ మాట్లాడుతూ..బిఆర్ ఎస్ నాయకులకు దేవుణ్ణి వేడుకునే అర్హత కూడా లేదు అనేది మీ భావన అని పేర్కొన్నాడు.మంథని లో గణపతి విగ్రహంతో ధర్నా చేసిన ఘటన పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన ప్రెస్ మీట్ పై బిఆర్ఎస్ నాయకుడు స్పందిస్తూ హిందూ ధర్మంలో అందున బడుగు బలహీన వర్గాల ప్రజలు చెట్టు నైనా,పుట్ట నైనా, రోడ్ మీద దొరికిన రాయి నైనా బొట్టు పెట్టి దేవుడని మొక్కుతారని,రోడ్ మీదే దొరికిందని చెప్పి తీసి పడేయం కదా అని గుర్తు చేశారు. నడి రోడ్ పై వినాయకుణ్ణి పెట్టడం సిగ్గు చేటు అని ఖండించిన కాంగ్రెస్ నాయకులకు ,దేవుడిని ఎక్కడైనా పెట్టు కోవచ్చు అంటూ,ఇక్కడ మాత్రమే పెట్టాలి,అక్కడ పెట్టవద్దు అంటూ ఏమైనా నియమ నిబంధనలు ఉన్నాయా,ఉంటే ఆ చట్టాలకు సంబంధించిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పట్టుకుని రావాలని సవాల్ విసిరాడు. ఏ కోరిక నెరవేరాలన్న మొదటగా వినాయకుని కొలుస్తాం కాబట్టి వినాయకుణ్ణి అక్కడ పెట్టుకుని మా మొరను నీవైన ఆలకించవయ్యా అంటూ ప్రార్థనలు చేస్తూ యూరియా ఇప్పించయ్యా అని వాడుకుంటున్న సమయంలో బూట్లు వేసుకుని వచ్చి వినాయకుడు దేవుడు అనే భయం,భక్తి లేకుండా అక్కడి నుండి దేవుణ్ణి ఎత్తుకుని పోయి మా భజన కార్యక్రమాన్ని చెడగొట్టి ఎక్కడో పడేసిన పోలీస్ అధికారుల పై కేసు పెట్టండి మీకు చేతనైతే అంటూ డిమాండ్ చేశాడు.కాంగ్రెస్ నాయకులు గత చరిత్రను ఆత్మ విమర్శ చేసుకోవాలని పేర్కొన్నాడు.రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేస్తే రైతులు రోడ్ల మీదకు ఎందుకు వస్తారని ప్రశ్నించాడు.

## దాసు సురేష్ కుటుంబసభ్యులను పరామర్శించిన విజయ్ కుమార్

### తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రతాపగిరి.విజయ్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి:** బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ తండ్రి రఘురామ్ ఇటీవల సర్గస్తులైనారు. ఈసంద ర్భంగా ఎర్రగట్టుగుట్ట సమీపంలోని సురేష్ ఇంటికివెళ్లి వారి కుటుంబ సభ్యులను తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి.విజయ్కుమార్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిసిఐక్యసంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎదునూరి రాజమౌళి, ఫ్రోగాలి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

